




# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం | 4 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8


# నిజమైన సుదీర్ఘ స్వప్నం



- సిద్దిపేటకు రైలు రావడం గొప్ప వరం
- కేసీఆర్ సీఎం కావడంతోనే నిజమైన కల
- ఒకనాడు రైలు ఎన్నికల నినాదం
- 33శాతం వాటా కట్టినా సీఎం ఫోటో పెట్టరా?
- రైలు కోసం కష్టపడ్డది మేము... డబ్బులిచ్చింది మేము
- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు



సిద్దిపేట, అక్టోబర్ 03, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట ప్రజల దశాబ్ధాల స్వప్నం నేడు సాకారం కావడం సంతోషంగా ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కావడం, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడం మూలంగానే సిద్దిపేటకు రైలొచ్చిందన్నారు. మంగళవారం నాడు సిద్దిపేట రైల్వే స్టేషన్ నుండి సికింద్రాబాద్‌కు ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో రైలును ప్రారంభించగా మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లతో కలిసి జెండా ఊపి రైలును ప్రారంభించారు. రైలులోనే కొండపాక వరకు ప్రయాణం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు ఒకనాడు సిద్దిపేట కలలుగన్న గోదావరి జలాలు, ప్రత్యేక జిల్లా ఏర్పాటు, రైల్వే కల సాకారమైందని, దీంతో ఎన్నికల హామీలుగానే మిగిలిన మూడు మాటలు నేడు నిజమయ్యాయన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా *మిగతా 2లో..*

# రైలు సంబరం రసాబస

- మేమంటే మేము తెచ్చాం
- బిఆర్ఎస్, బీజేపి పార్టీల మధ్య లొల్లి
- ఒక దశలో బాహాబాహీ
- పలువురికి గాయాలు



సిద్దిపేట, అక్టోబర్ 03, మనం న్యూస్ ప్రతినిధిః దశాబ్ధాల రైలు స్వప్నం సాకారమయ్యే సందర్భం అత్యంత ఆనందోత్సాహాల మధ్య పండుగ వాతావరణంలో జరుగుతుందనుకుంటే చివరకు కార్యక్రమం కాస్తా *మిగతా 2లో..*

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకం
# పేదలకు వరం
### మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

2 లో



# నిజమైన సుదీర్ఘ స్వప్నం

మొదటి పేజీ తరువాయి..

సిద్దిపేటకు రైలొస్తుందని అబద్ధాలు చెబుతూ అధికారంలోకి వచ్చారే తప్పితే రైలు కల నిజం చేయలేదన్నారు. 2006లో సిద్దిపేటకు రైల్వే లైన్ మంజూరు అయినప్పటికీ 33 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాలని చెప్పినప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులు మారినా రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం మూలంగా రైలు కల కలగానే మిగిలిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఫలితం, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి కావడంతో రైల్వే పనులు మళ్లీ చకచకా మొదలయ్యాయన్నారు. నాడు కేంద్ర మంత్రిగా సిద్దిపేటకు రైలు కోసం అనుమతులు తీసుకువచ్చిన కేసీఆరే నేడు ముఖ్యమంత్రి హోదాలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున చెల్లించాల్సిన 33 శాతం వాటాను చెల్లించడం మూలంగానే రై ల్వే పనులు శరవేగంగా జరిగాయన్నారు. సిద్దిపేట, మెదక్, కరీంనగర్‌లపై నాటి ప్రభుత్వాలు రైలు రాకుండా కక్షకట్టాయని, ఇప్పుడు చిత్తశుద్ధితో కేసీఆర్ నేతృత్వంలో రైలుకల సాకారమైతే మావల్లే రైలొచ్చిందంటూ బీజేపి వాళ్లు చెప్తుండడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా అయిన 33 శాతంలో భాగంగా 2508 ఎకరాల భూ సేకరణ కోసం రూ. 310 కోట్లు తెలంగాణ ప్రభుత్వం చెల్లించినా కూడా ప్రారంభోత్సవ సమయంలో కనీసం ముఖ్యమంత్రి ఫోటో పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరు చూస్తుంటే సొమ్మొకడిది, సోకొకడిది అన్న చందంగా కనిపిస్తుందని, కష్టపడ్డది రాష్ట్ర ప్రభుత్వమైతే నిధులు వెచ్చించింది రాష్ట్ర ప్రభుత్వమైతే కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో, ప్రారంభోత్సవం రోజు ఆర్భాటం ఎందుకు చేసిందో అర్థం కావడం లేదన్నారు. సిద్దిపేట రైలు కోసం నాడు కష్టపడ్డది కేసీఆర్, నేడు రాష్ట్ర ప్రభుత్వ వాటాను ముఖ్యమంత్రి హోదాలో చెల్లించింది కేసీఆర్ అని, కేసీఆర్ లేకుంటే సిద్దిపేటకు రైల్వే లైనే లేదన్నారు. ఒకప్పుడు పాలించిన కాంగ్రెస్ అబద్ధాలతో మోసం చేస్తూ అడ్రస్ లేకుండా పోయిందని, ఇప్పుడు బీజేపి కూడా అదే దారిలో పయనిస్తుందన్నారు.

# రైలు సంబరం రసాబస

మొదటి పేజీ తరువాయి..

రసాబసగా మారింది. సిద్దిపేటకు రైలు మా ఘనత అంటే మా ఘనత అంటూ బీజేపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నినాదాలతో సిద్దిపేట రైల్వే స్టేషన్ హోరెత్తింది. కొత్తగా రైలు సిద్దిపేట నుండి సికింద్రాబాద్‌కు వెళ్తున్న అరుదైన ఘట్టాన్ని ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో నిజామాబాద్ నుండి ప్రారంభించదలచారు. ఈ కార్యక్రమంలో స్థానిక మంత్రి హరీష్‌రావు పాల్గొని జెండా ఊపి జాతికి అంకిత చేసే కార్యక్రమం కన్నులపండుగగా జరగాల్సి ఉండేది. కానీ సిద్దిపేటకు రైలు తీసుకురావడం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి, హరీష్‌రావుతపనే కారణమంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముమ్మాటికీ రైలు కోసం అన్ని విధాలా సహకరించి నిధులు సమకూర్చింది బీజేపి సర్కారేనంటూ, ఇది ముమ్మాటికి మోడీ విజయమేనంటూ బీజేపి నాయకులు కార్యకర్తల నినాదాలతో రైల్వే స్టేషన్ మారుమోగిపోయింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, స్థానిక పోలీసులు ఇరు వర్గాలను వారించేందుకు సజావుగా కార్యక్రమాన్ని నడిపించేందుకు ఎంత ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. వర్చువల్ విధానంలో రైలు ప్రారంభించే సమయానికే పెద్ద సంఖ్యలో ఇరు పార్టీల నాయకులు జెండాలు, ఫ్లకార్డులు చేతబట్టి పోటాపోటీగా నినాదాలు చేయడంతో ఒక దశలో ఏం చేయాలో అర్థం కాక పోలీసులు నెత్తి పట్టుకున్నారు. ఈ క్రమంలో ఏసిపి సురేందర్‌రెడ్డి కల్పించుకొని ఇరు వర్గాలను శాంతింపజేసే ప్రయత్నం చేసినప్పటికీ కాసేపు సజావుగా నడిచేందుకు ఇరువురు సహకరించి నప్పటికీ మరోమారు కొంతమంది కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేయడంతో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది. మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లు రైలును ప్రారంభించేందుకు రాగా అప్పటికే రైల్వే స్టేషన్‌కు దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు చేరుకోవడంతో పరిస్థితిని ముందే గమనించిన స్థానిక పోలీసులు రఘునందన్‌రావును విఐపి లాంజ్‌లోకి తీసుకెళ్లారు. రైలును ప్రారంభించేందుకు హరీష్‌రావు వస్తున్న మార్గాన్ని క్లియర్ చేసినట్టుగా రోప్ పార్టీ బృందంతో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలను పోలీసులు ఆపినప్పటికీ, మరో మార్గం గుండా హరీష్‌రావు రావడం, రైలును





ప్రారంభించడం చకచకా జరిగిపోయాయి. సిద్దిపేటకు రైలు వచ్చేందుకు అవసరమైన రాష్ట్ర వాటా 33 శాతాన్ని సుమారు రూ. 330 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుంటే రైలొచ్చేదా ఇది ముమ్మాటికీ కేసీఆర్ ఘనతే అని, ఇలాంటి సందర్భాన్ని విస్మరించి కనీసం ఫ్లెక్సీల్లో సీఎం ఫోటో కూడా వేయరా అంటూ మంత్రి హరీష్‌రావు సంబంధిత రైల్వే అధికారులపై అసహనం వ్యక్తం చేయడంతో మరోమారు రసాభస కొనసాగింది. ఈ క్రమంలోనే సీఎం కేసీఆర్ లేని ఫ్లెక్సీ వద్దంటూ కొంతమంది కార్యకర్తలు మోదీ ఫ్లెక్సీలు చింపడంతో బీజేపి నాయకులు, కార్యకర్తలు రెచ్చిపోయారు. ఇరువురి బాహాబాహీ మధ్య కుర్చీలు, పూలకుండీలు పూర్తిగా ధ్వంసం కాగా ఓ పోలీస్ అధికారికి, ఇరు పార్టీల నాయకులకు చిన్న చిన్న గాయాలు అయ్యాయి. ఏదేమైనా అత్యంత సంబరంగా జరగాల్సిన రైలు ప్రారంభ కార్యక్రమం చివరకు రసాభసగా మారింది.



## భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



మిరుదొడ్డి, అక్టోబర్ 03, మనం న్యూస్ః కస్తూర్బా బాలికల విద్యాలయం భవ నంపై అంతస్తు నుండి దూకి విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘ టన మిరుదొడ్డి మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పాఠశాల ప్రత్యేక అధికారి తెలిపిన వివారల ప్రకారం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రక్షిత గత కొంత కాలంగా మానసిక స్థితి బాగాలేక ఇబ్బంది పడుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల రేషన్ కార్డు ఈ కేవైసి నిమిత్తం ఇంటింటికి వెళ్లి రెండు రోజుల క్రితం పాఠశాలకు తిరిగి వచ్చింది. మంగళవారం తరగతి నిర్వహణ సమయంలో వ్యక్తిగత అవసరాల నిమిత్త హాస్టల్‌కు వెళ్లింది. వసతి గృహంలో ఎవరూ లేని సమయంలో పై అంతస్తుకు వెళ్లి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన సిబ్బంది 108 లో చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు చరవాణి ద్వారా సమాచారం అందించినట్లు వారు తెలిపారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకం పేదలకు వరం

### మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

పాపన్నపేట, అక్టోబర్ 03, మనం న్యూస్ః పేద ప్రజల కష్టాలను తెలుసుకున్న సీఎం కేసీఆర్ డ బుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాచారం గ్రామంలో నిర్మించిన 48 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం బాచారం గ్రామ సర్పంచ్ వెంకటరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకం పేద ప్రజలకు వరం అన్నారు. బాచారం గ్రామస్తుల సంవత్సరాల కల గుండువాగు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాధ్యమైందన్నారు. బాచారం గ్రామంలో 24 మందికి రైతుబీమా, 33 మందికి దళితబంధు ఇస్తున్నామని, గత ప్రభుత్వాల హయాంలో బాచారం గ్రామం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బాచారం గ్రామస్తుల కోరిక మేరకు త్వరలో గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల భవన నిర్మాణం చేపడుతామని, త్వరలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు రాని వారు గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉద్యమ కాలంలో 14 సంవత్సరాల కాలంపాటు ఊరూరు తిరిగిన కేసీఆర్ పేద ప్రజల కష్టాలను తెలుసుకొని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు సమస్య విపరీతంగా ఉండేదని, కరెంటు కోసం రాస్తారోకోలు, ధార్నాలు, అధికారులను బంధించడం వంటివి చేసేవారని తెలంగాణ రాష్ట్రం వచ్చాక కరెంటు కష్టాలు పోయాయని, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తుల కోసం ఇల్లు వదిలి మూడు నాలుగు రోజులు గడిపే రోజులు పోయాయన్నారు. అన్ని కులాల వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ వివిధ పథకాల ద్వారా అందరికీ లబ్ధి చేకూర్చుతున్నారన్నారు. రానున్న కాలంలో మెదక్ మరింత అభివృద్ధి చెందుతుందని, గాంధీ ఆసుపత్రి తరహాలో మెదక్‌లో కొత్తగా నిర్మించే ఆసుపత్రికి 5వ తేదీన శంకుస్థాపన చేయనున్నామని, వైద్య ఆరోగ్య రంగంలో సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి పోచన్నోల్ల నాగమణి, ఏడుపాయల దేవస్థానం ఛైర్మన్ బాలా గౌడ్, ఏఎంసి ఛైర్మన్ వెంకట్‌ఎరడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి పవిత్ర దుర్గయ్య, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### వైస్ ఎంపిపి బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి



తొగుట, అక్టోబర్ 03, మనం న్యూస్ః తొగుట మండలం కాన్గల్ గ్రామంలో మల్లారెడ్డి మెడికల్ కళాశాల, నారాయణ హృదయాలయ ఆసుపత్రి యాజమాన్యం అందిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని కాన్గల్ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి బాసిరెడ్డి గారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో అన్ని రకాల వైద్య సమస్యలు ఉన్నవారు మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రజలు వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాన్గల్ గ్రామ సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మాచారం మల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ చింతమడక శ్రీధర్, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, చింతమడక రవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అబద్ధపు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మంత్రి

-ఇండ్ల పట్టాల గురించి ప్రశ్నిస్తే

ఓట్లేసిన వారినే అడగమనడం అవివేకం

-మరోమారు బిఆర్ఎస్‌కు దుబ్బాకలో భంగపాటు తప్పదు

-బీజేపి విజయం తథ్యం

-మంత్రిపై దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆగ్రహం



దుబ్బాక టౌన్, అక్టోబర్ 03, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుంటే మంత్రి హరీష్‌రావు అబద్ధపు మాటలతో దుబ్బాక ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడడం సరికాదని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు ఇటీవల దుబ్బాక పర్యటనలో భాగంగా రఘునందన్‌రావు దుబ్బాకకు చేసిందేమీ లేదని మాట్లాడడం సరికాదన్నారు. దుబ్బాకలో 2018లో పూర్తయిన డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వకుండా పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే గెలిచిన సంవత్సరం లోపలే పేద ప్రజలకు ఇళ్లను తానే పంపిణీ చేశానన్నారు. పంపిణీ చేసిన ఇండ్లకు ఇంత వరకు కూడా పట్టాలు అందించకపోవడం బాధాకరమని, ఇదే విషయమై డబుల్ బెడ్‌రూమ్ ప్రజలు మంత్రిని ప్రశ్నిస్తే మీరు ఎవరికి ఓట్లేసారో వారినే అడగండి అని అడగడం మంత్రి అవివేకానికి నిదర్శనమన్నారు. పదేళ్లలో జరిగిన దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. దుబ్బాక నియోజకవర్గానికి ఏమీ చేయలేనన్న మంత్రి గతంలో మంత్రి హరీష్‌రావు, సీఎం కేసీఆర్ చేయని దుబ్బాక ముస్తాబాద్ రోడ్లకు సెంట్రల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు తీసుకువచ్చి మంత్రిచేత శంకుస్థాపన చేయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. పేదల పెన్నిది సోలిపేట రామలింగారెడ్డి అన గొప్పలు చెప్పిన మంత్రి ఉద్యమ కుటుంబానికి ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. కేవలం డబ్బుల కోసమే దుబ్బాక టికెట్‌ను కొత్త ప్రభాకర్‌రెడ్డికి అమ్ముకున్నారన్నారు.సిద్దిపేట కోమటి చెరువు మీద పెట్టిన నిధులు, దుబ్బాక నియోజకవర్గంపై ఈ పదేళ్లలో కూడా పెట్టలేదని, కావాలంటే సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కూడా చర్చకు సిద్ధంగా ఉన్నానన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం సిడిఎఫ్ కింద నిధులు విడుదల చేస్తే వాటిని కూడా దారిమళ్లించిన ఘనత మంత్రి హరీష్‌రావుకే దక్కుతుందన్నారు. ఈ ప్రాంత ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఊరుకునేది లేదన్నారు. ఆనాడు రామలింగారెడ్డి చేపట్టిన పనులకే కొబ్బరికాయ కొడుతున్నానని మంత్రి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. సిద్దిపేట ప్రాంతానికి మరో రింగ్‌రోడ్డు వేయించుకున్న హరీష్‌రావు ఆ నిధులు కేంద్ర ప్రభుత్వ నిధులు కావా అని ప్రశ్నించారు. గతంలో రామలింగారెడ్డి హయాంలో హబ్సిపూర్ నుండి దుబ్బాక అంబేద్కర్ విగ్రహం వరకు ఫోర్ లేన్ రోడ్డు రూ.7 కోట్లతో మంజూరు చేశారని, కానీ ఇంత వరకు ఎందుకు పనులు ప్రారంభించలేదో చెప్పాలన్నారు. సిద్దిపేట ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం రైల్వేను మంజూరు చేసిందని, ప్రోటోకాల్ ప్రకారం తనను ఆహ్వానిస్తే తననెందుకు ఆహ్వానిస్తున్నారని మంత్రి ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే రూ.500 కోట్లతో అభివృద్ధి చేపట్టేవారమని మంత్రి అనడం బాధాకరమని, భారత రాజ్యాంగం ప్రకారం ఏ ప్రాంతం మీద కూడా వివక్ష చూపడం సరికాదన్నారు. ఎవరెన్నిజిమ్మిక్కులు చేసినా ప్రజలెవరూ నమ్మబోరని, ఉప ఎన్నికల్లో ఎన్నో ప్రొసీడింగ్ కాపీలుక ఉల సంఘాలకు ఇచ్చారని, ఎన్ని భవనాలు నిర్మించారో ఈ ప్రాంత ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

ఎంతమంది కలిసి వచ్చిన మరోసారి దుబ్బాకలో మరోసారి బిఆర్ఎస్ పార్టీకి భంగపాటు తప్పదని, బిజేపి జెండా ఎగురడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్‌గౌడ్, మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ చింత సంతోష్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ దూలం వెంకట్ గౌడ్, నాయకులు మచ్చ శ్రీను, పుట్ట షాదుల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఛలో హైదరాబాద్ ధర్నాను

# జయప్రదం చేయాలి

### అంగన్‌వాడి యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ



తొగుట, అక్టోబర్ 03, మనం న్యూస్ః అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై డిమాండ్ చేస్తూ నేడు హైదరాబాద్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అంగన్‌వాడి యూనియన్ జిల్లా కోశాదికారి జి. పద్మ విజ్ఞప్తి చేశారు. తొగుట మండల కేంద్రంలో అంగన్‌వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారం 23వ రోజుకు చేరుకోగా అంగన్‌వాడి యూనియన్ జిల్లా కోశాధికారి జి. పద్మ సమ్మెకు మద్ధతు పలికి మాట్లాడారు. ఉద్యోగులనుపర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 23 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరైన పద్ధతి కాదన్నా. సరిహద్దు తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ంగన్‌వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో అంగన్‌వాడి ఉద్యోగులకు హెల్త్‌కార్డులు మంజూరు చేసి కర్ణాటక రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినంట్ చేసి వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా నేడు నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ ధర్నాను అంగన్‌వాడి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఉద్యోగులు అనిత, మాధవి, వసంత, వీణ,జ్యోతి, శ్యామల, స్వప్న, కనకలక్ష్మి, కవిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



## 7న ఛలో ఆలంపూర్‌ను

# విజయవంతం చేయాలి

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 03, మనం న్యూస్ః వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న ఆలంపూర్ నుండి హైదరాబాద్ వరకు మందకృష్ణ మాదిగ చేస్తున్న మాదిగల విశ్వరూప మహాపాదయాత్రను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జ్ మళ్లిగారి యాదగిరి మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ కోరారు. మహాపాదయాత్ర గోడ పత్రికను సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం మొదటి నుండి ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్ధతు తెలిపి తీరా అధికారంఓలకి వచ్చాక 9 ఏళ్లవుతున్నా బిల్లు పెట్టకపోవడం మాదిగలను మోసం చేయడమే అవుతుందన్నారు. ఇప్పటికైనా బీజేపి మాదగిలకు ఇచ్చిన మాట ప్రకారం బిల్లు పెట్టాలని, లేనిపక్షంఓ వచ్చ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జ్ మళ్లిగారి యాదగిరి, ఎంఆర్‌పిఎస్‌జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా ఇంచార్జ్ సామ్రాట్ ప్రకాష్, ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు, మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పెర్క పర్శరామలునాయ్, కొలిమె మల్లేష్, సుంచు రమేష్, బింగి పవన్‌క ళ్యాణ్, ఆంజనేయులు, లింగం, శంకర్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి కమిటీ ఏర్పాటు పట్ల హర్షం

### పిఆర్‌టియు తొగుట మండల శాఖ అధ్యక్షులు రామచంద్రారెడ్డి



తొగుట, అక్టోబర్ 03, మనం న్యూస్ః ఎంతో కాలం గా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదురుచూస్తున్న పిఆర్‌సి కమిటీని ప్రభుత్వం నియమించడం హర్షనీయమని పిఆర్‌టియు తొగు ట మండల శాఖ అధ్యక్షులు పి. రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్. కనకారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యంతర భృతిని కేవలం 5 శాతం ప్రకటించడం శోచనీయమని, కనీసం 15 శాతం ప్రకటిస్తారని ఉపాధ్యాయులు ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 5 శాతం ఐఆర్ ప్రకటిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు లోనయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరా లోచన చేసి 15 శాతానికి తగ్గకుండా మధ్యంతర భృతిని ప్రకటించేలా కృషి చేయాలని ఎమ్మెల్సీని, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు తొగుట మండల పిఆర్‌టియు శాఖ తరుపున విజ్ఞప్తి చేశారు.



రైలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకుల బ్లేడ్ దాడిలో గాయపడ్డ బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి



## ఫోటో వీడియో గ్రాఫర్ మండల నూతన అధ్యక్షులుగా భాస్కర్‌రెడ్డి



సిద్దిపేట, అక్టోబర్ 03, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ మండల నూతన అధ్యక్షులు గా మహిమల భా స్కర్‌రెడ్డి ఎన్నికయ్యారు. మం గళవారం రోజున సిద్దిపేట జిల్లా ఫోటో భవన్‌లో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షునిగా మహిమల భాస్క ర్‌రెడ్డి, ప్రధా న కార్యదర్శిగా అరగొండ గణేష్, క్యాషియర్‌గా లగిశెట్టి నవీన్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లకు అన్ని వేళలా అందుబా టులో ఉండి సహాయ సహకారాలు అందిస్తూ ఫోటోగ్రాఫర్ల ఎదుగుద లకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ఫోటో గ్రాఫర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ పాటుపడుతానన్నారు.

### విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో

## శౌర్య జాగరణ యాత్ర



కొమురవెల్లి, అక్టోబర్ 03, మనం న్యూస్ః విశ్వహింగూ పరిషత్ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శౌర్య జగరణ రథయాత్ర మంగళవారం రోజున కొమురవెల్లిలో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 14 వరకు ఈ యాత్ర నిర్వహించడం జరుగు తుందని, ఇందులో భాగంగా కేంద్రం పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాకు సంబంధించిన యాత్ర వీర బైరాంపల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శౌర్య జాగరణ యాత్ర వివిధ పట్టణాలో తిరుగుతూ నేడు కొమురవెల్లిలో సాగిం దన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు మాట్లాడుతూ దేశంలోని యువత దేశం కోసం ఆలోచించాలని, యువత మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. దేశభక్తుల స్ఫూర్తితో మన దేశాన్ని రక్షించుకో వానల్నారు. మెదక్ విభాగ్ గ్యాదరి రాజారాం, సిద్దిపేట జిల్లాకార్య దర్శి బూస నరేష్, బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ ఎక్కలదేవి శ్రీనివాస్, బైరి మురళి, బోనాల శ్రీనివాస్, పొదిల్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# అరుదైన అత్యాధునిక వైద్యం

**-బాలున్ని వికలాంగుడిగా కాకుండా చేసిన శస్త్రచికిత్స**

**-వివరాలు వెల్లడించిన డా. మనీష్‌కుమార్ జైన్**

సిద్దిపేట, అక్టోబర్ 03, మనం న్యూస్ ప్రతినిధిః సైకిల్ ప్రమాదంలో గాయపడి చేయికి రక్త ప్రసరణను అందించే నరాలు ఒత్తిడికి గురై రక్తప్రసరణ అందక ఇక వికలాంగత్వం తప్పదని అందరూ భావించిన సమయంలో హ్యాండ్ మైక్రో వాస్కులార్ సర్జరీ పద్ధతి ద్వారా అరుదైన శస్త్ర చికిత్స చేసి బాలుడిని వికలాంగుడు కాకుండా కాపాడగలిగామని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి హ్యాండ్ మైక్రో సర్జన్ డా. మనీష్‌కుమార్ జైన్ తెలిపారు. చిన్నగుండవెల్లి గ్రామానికి చెందిన ఉడుత రాంచరణ్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతూ ఆగస్టు 30వ తేదీన ఇంటికి వెళ్తున్న క్రమంలో సైకిల్‌పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయ. చికిత్స నిమిత్తం సిద్దిపేటలోని న్యూరో సర్జన్ శ్రీనివాస్ దగ్గరికి తీసుకువెళ్లగా బాలుడి పరిస్థితిని పరిశీలించిన వైద్యులు రక్త ప్రసరణ నిలిచిపోయిందని, ప్రత్యేకమైన సర్జరీ అవసరమని తమ వద్దకు పంపించగా వెనువెంటనే స్పందించి అవసరమైన వైద్యం చేయగా బాలుడు పూర్తి స్థాయిలో కోలుకున్నాడన్నారు. బాలుడికి ఎముక విరగడంతోపాటు రక్త ప్రసరణను అందించే నాళాన్ని పునరుద్ధరించేందుకు గానుఅత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్‌ను





విజయవంతంగా నిర్వహించామన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారంనాడు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించి ఆపరేషన్ విధానాన్ని వివరించారు. చేయి విరగడం అత్యంత సహజమని, కానీ రక్తప్రసరణ ఆగిపోవడం అత్యంత అరుదుగా జరుగుతుందని, ఇలాంటి సందర్భంలో సరైన సమయానికి రక్తప్రసరణ నిలిచిపోయిందన్న విషయాన్ని గమనించి డా. సముద్రాల శ్రీనివాస్ మా వద్దకు పంపించగా రెండు గంటల పాటు తనతోపాటు ఆర్థోపెడిక్ విభాగ డాక్టర్ డా.. పూర్ణచంద్ర తేజస్వితోపాటు మరికొందరు రిడక్షన్ కెవైర్ ఫిక్సేషన్, బ్రేక్స్ ఏ లాడరీ రిపేర్ పద్ధతుల ద్వారా శస్త్రచికిత్స చేయడంతో రక్తప్రసరణ పునరుద్ధరణ అయిందన్నారు. సకాలంలో సరైన సమయంలో స్థానిక వైద్యుడు రక్తప్రసరణ అందడం లేదన్న విషయాన్ని గమనించి తమ వద్దకు రిఫర్ చేయడం మూలంగానే బాలుడికి ఆపరేషన్‌ను విజయవంతంగా చేయలిగామన్నారు. శస్త్రచికిత్స నిమిత్తం ఎంతో డబ్బు అవసరమవుతుందని, వారి పేద పరిస్థితి గమనించి బాలుడిని వికలాంగుడితత్వం నుండి కాపాడాలనే ఉద్దేశంతో వెనువెంటనే ఆపరేషన్ చేసి తక్కువ ఖర్చుతోనే వైద్యం అందించామన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ప్రతినిధులు రాజిరెడ్డి నరేందర్, చికిత్స పొందిన బాలుడు రాంచరణ్, స్థానిక వైద్యులు సముద్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు.




## సిద్దిపేట అన్నింటిలో ఆదర్శం

**మహిళల ఆరోగ్య రక్షణకై ఋతుప్రేమ**

**మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు**



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 03, మనం న్యూస్ః సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ రాష్ట్రానికే ఆద ర్శంగా నిలిచిందని మున్సి పల్ ఛైర్మన్ మంజుల రాజన ర్సు అన్నారు. మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు గ ణేష్‌నగర్ వై జంక్షన్, సిరిసిల్ల రోడ్డులోని ఎల్లమ్మ గుడి దేవి ఫంక్షన్ హాల్‌లో పలు వార్డులకు చెందిన మహిళలకు ఋతుప్రేమ కార్యక్రమం పట్ల అవగాహన కల్పించి ఉచితంగా ఋతు స్రావ కప్పులు, బట్ట ప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడు తూ పట్టణ మహిళల ఆరోగ్యం కోసం ఋతుప్రేమ అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని, ఇంతటి గొప్ప కార్యక్రమం సిద్దిపేట జిల్లాలో తప్ప దేశంలో మరెక్కడా లేదన్నారు. సిద్దిపేట పట్టణంలో 45 వేల మంది మహిళలు ఋతుస్రావ కప్పులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్లు కెమ్మసారం ప్రవీణ్, వడ్లకొండ సాయికుమార్, సాయన్నగారి సుందర్, బర్ల మల్లికార్జున్, తస్లీమా బేగం మోయిజ్, గుడాల సంధ్య శ్రీకాంత్, తాడూరి సాయీశ్వర్ గౌడ్, పర్యావరణ ప్రేమికురాలు డా. శాంతిసానిటరీ ఇన్‌స్పెక్టర్ మాధవి , మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యతో యువతి ఆత్మహత్య

**కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



తొగుట, అక్టోబర్ 03, మనం న్యూస్ః గత కొన్ని రోజులుగా తలనొ ప్పితో బాధపడుతూ ఎం తకూ నయం కాకపోవ డంతో యువతి తీవ్ర మనోవేదనకు గురై ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తొ గుట మండలం ఎల్లా రెడ్డిపేట గ్రామంలో మం గళవారం చోటు చేసు కుంది. తొగుట ఎస్ఐ లింగం తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కోడలి మల్లేశంకు ఇద్దరు కూతర్లున్నారు. ఐదు సంవత్సరాల క్రితం తన పెద్ద కూతరు శిరీష ప్రమాదంలో తలకు గాయమైందని, అప్పటి నుండి తలనొప్పితో బాధపడుతుండేదని, గత 15 రోజుల కిందట తన అమ్మమ్మ ఇంటికి రాఘవాపూర్ గ్రామానికి వెళ్లి తిరిగి సోమవారం ఎల్లారెడ్డిపేటకు వచ్చిందని, అప్పటి నుండి మళ్లీ తలనొప్పి రావడంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని సిద్దఘవగా మంగళవారం ఉదయం ఎప్పటిలాగే తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి లోపల గడి పెట్టి ఉండడంతో ఎంత పిలిచినా కూతురు తలుపు తెరవలేదు. దీంతో అనుమానం వచ్చి కిటికిలో నుండి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే తన పెద్ద కూతురు శిరీష ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకొని చనిపోయి ఉందని తెలిపారు. తన కూతురు అనారోగ్య సమస్య పట్ల తీవ్ర మనస్తాపానికి గురై ఉరి వేసుకొని చనిపోయిందని, తగు చర్యకై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగం తెలిపారు.

# దుద్దెడలో రైలు దిగిన మంత్రి

## స్వాగతం పలికిన స్థానిక ప్రజాప్రతినిధులు



కొండపాక, అక్టోబర్ 03, మనం న్యూస్ః సిద్దిపేటలో రైలును ప్రారంభించి రైలులో ప్రయాణిస్తూ దుద్దెడకు చేరుకున్న మంత్రి హరీష్‌రావుకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రాంత ప్రజల దశాబ్ధాల కల నెరవేరిన వేళ రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలు రైలులో వస్తున్నారని తెలిసి ప్రజలు నాయకులు, ప్రజాప్రతినిధులు దుద్దెడ స్టేషన్‌కు చేరుకొని రైలు వద్ద వారికి స్వాగతం పలికారు. రైలు రాకతో దుద్దెడ రైల్వే స్టేషన్‌లో ప్రజలతో కిక్కిరిసిపోయింది. జన సంద్రాన్ని చూసిన మంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ ముందుకు సాగారు. అంతకుముందు బీజేపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పోటా పోటీగా నినాదాలు చేయడంతో రైల్వే స్టేషన్ నినాదాలతో హోరెత్తింది.

## సమీకృత కార్యాలయ భవన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి

కొండపాక, అక్టోబర్ 03, మనం న్యూస్ః మండల కేంద్రమైన కొండపాకలో నిర్మించిన సమీకృత కార్యాలయ సముదాయ భవనాన్ని



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. కార్యాలయంలోని అన్ని శాఖల కార్యాలయాలను సందర్శించి అధికారులను, ఎంపిపి, జెడ్పిటిసిలను వారి వారి గదుల్లోని నూతన కార్యాలయాల్లో కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ, ఎంపిపి రాగల సుగుణ దుర్గయ్య, జెడ్పిటిసి సభ్యురాలు అశ్విని ప్రశాంత్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కొండపాక సర్పంచ్ చిట్టి మాధురి, దుద్దెడ సర్పంచ్ మహదేవ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రవచనాలను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

### ఉత్సవ కమిటీ అధ్యక్షులు నందిని శ్రీనివాస్



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 03, మనం న్యూస్ః సిద్దిపేట పట్టణంలో మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వర్‌రావు ద్వారా మానవీయ విలువలు అనే అంశంపై నిర్వహించిన ప్రచన కార్యక్రమం విజయ వంతమైందని ఉత్సవ కమిటీ అధ్యక్షులు నందని శ్రీనివాస్ తెలిపారు. మూడు రోజుల పాటు సాగిన ఈ ప్రవచనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములై తమవంతు పాత్ర పోషించిన మీడియా మిత్రులు, పోలీసులు, మున్సిపల్, వైద్య, అగ్నిమాపక సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రవచనాలకు సిద్దిపేట పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరవడం జరిగిందని, మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో సిద్దిపేటలో మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రవచనాలకు హాజరై విజయవంతం చేసిన భక్తుల తోపాటు అన్ని శాఖల వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ప్రధాని మోడీకి బీజేపి నాయకుల ధన్యవాదాలు

కొండపాక, అక్టోబర్ 03, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా ప్రజల దశాబ్ధాల రైల్వే ప్రయాణ కల నెరవేర్చిన భారత ప్రధాని నరేంద్రమోడీకి ఉమ్మడి కొండపాక మండల బీజేపి అధ్యక్షులు మన్నెం శశిధర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం నిజామాబాద్ నుండి వర్చువల్‌గా సిద్దిపేట నుండి సికింద్రాబాద్ వరకు రైలు సర్వీసును భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా బీజేపి నాయకులతో కలిసి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నూతనంగా ప్రారంభమైన రైలు సర్వీస్‌కు దుద్దెడ రైల్వే స్టేషన్‌లో పుష్పాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిలో అనేక రకాలుగా తోడుంటుందన్నారు. ప్రధాని మోదీ 2016లో గజ్వేల్‌లోని కోమటిబండకు మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించడానికి వచ్చినపుడు సిద్దిపేట మనోహరాబాద్ రైల్వేలైన్‌కు శంకుస్థాపన చేశారన్నారు. నేడు మోదీ ఈ రైల్వే సర్వీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కేంద్రం అనేక రకాలుగా రాష్ట్రానికి సహకరిస్తున్నప్పటికీ మంత్రి హరీష్‌రావు ప్రారంభిస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇది మంత్రి దగా రాజకీయానికి నిదర్శనమన్నారు. మంత్రి చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నలగామ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బీజేవైయం అధ్యక్షుఉ బొంగోని సురేష్ గౌడ్, జిల్లా కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షులు గడ్డమీది రామస్వామి, ఉమ్మడి కొండపాక మండల ప్రధాన కార్యదర్శుల రాశుల కిషన్‌రావు, దాసరి భానుచందర్, ఉపాధ్యక్షులు నీల సత్యం, కోశాధికారి శ్రీహరి, మండల సోషల్ మీడియా కన్వీనర్ తాళ్లపల్లి



ప్రవీణ్ గౌడ్, నాయకులు సురేష్, తిరుపతి పాండు, చేర్యాల ప్రవీణ పాండరి, శ్రీకాంత్, మహేందర్, సాయి, నితిన్‌లు పాల్గొన్నారు. లకుడారం రైల్వే స్టేషన్‌లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం గురువారెడ్డి, ఉమ్మడి కొండపాక మండల ప్రధాన కార్యదర్శి పండరి హరీష్‌రావు, ఉపాధ్యక్షులు కూరెళ్ల నాగేందర్‌రెడ్డి, రెడ్డమైన లింగం, కిసాన్‌మోర్చ అధ్యక్షులు గౌరారం కృష్ణ, కార్యవర్గ సభ్యులు దాసరి స్వామి, కోరె సంతోష్, నాయకులు గట్టు అనిల్, వెంకటేష్, అరకదాల కరుణాకర్, బిక్షపతి, కుమార స్వామి, సాయి తదితరులు నూతన రైలుకు పుష్పాలతో స్వాగతం పలికారు.

# రెవెన్యూ డివిజన్ సాధించే వరకు అండగా ఉంటాం



## దీక్షలో పాల్గొన్న టెంట్‌హౌజ్ ఓనర్స్

చేర్యాల, అక్టోబర్ 03, మనం న్యూస్ః చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించే వరకు జేఏసి ఉద్యమానికి అండగా ఉంటామని టెంట్‌హౌజ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రంగు అయిలయ్య గౌడ్, అధ్యక్షులు ఎండి. బాబు అన్నారు. చేర్యాల రెవెన్యూ డివి జన్ సాదనకు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 23వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో చేర్యాల,మద్దూరు, కొమురవెల్లి మండలాల టెంట్‌హౌజ్ ఓనర్లు పాల్గొన్నారు. వారికి జేఏసి ఛైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో ఛైర్మన్ పూర్మ ఆగంరెడ్డిలు కండువాఉ వేసి దీక్షలు ప్రారంభించారు.ఈ సందర్భంగా టెంట్‌హౌజ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో రాష్ట్రం సాధించే వరకు పోరాటం చేశామని, నేడు చేర్యాల ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం, అస్తిత్వం రెవెన్యూ డివిజన్ ద్వారానే సాధ్యమన్నారు. ఈ దీక్షలో టెంట్ హౌజ్ ఓనర్లు ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి కనకయ్య, సహాయ కార్యదర్శి బుట్టి శ్రీనివాస్, కోశాధికారి రాగి నిరంజన్‌చారి, కార్యవర్గ సభ్యులు తుమ్మలపల్లి అంజయ్య, గాజుల సత్యం, వెంకటే, గజ్జి కనకయ్య, గడిపె ప్రభాకర్, బొప్పనపల్లి మల్లేశం, ఏంటే నరేష్, గుడ్ల నర్సింలుతోపాటుత దితరులు పాల్గొన్నారు.

# మాంకాల నవీన్‌కుమార్‌కు డాక్టరేట్

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 03, మనం న్యూస్ః మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా మనం ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సిద్దిపేట జిల్లాకు చెందిన మాంకాల నవీన్‌కుమార్‌కు ఆయన సేవలను గుర్తించి నేషనల్ మహాత్మాగాంధీ శాంతి సేవా రత్న అవార్డును, గౌరవ డాక్టరేట్‌ను అందజేసింది. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు అందజేశారు. సమాజానికి సేవలు చేస్తూ దైవ సంబంధిత కార్యక్రమాలతోపాటు నిరుపేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించే వారిని గుర్తించి నేషనల్ మహాత్మాగాంధీ శాంతి సేవా రత్న అవార్డు అందజేసినట్లు మనం ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్‌కువూర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఫౌండేషన్ వారు అందించిన ఈ పురస్కారం తన జీవితంలో ఎప్పటికీ మర్చిపో లేనని, ఈ పురస్కారం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.







# సీఎం కేసీఆర్ అంటే ప్రగతి

## పిసిసి పేమెంట్ కలెక్షన్ సెంటర్

## గజ్వేల్‌కు 10 వేల గృహలక్ష్మి ఇండ్లు

## కేసీఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు





గజ్వేల్, అక్టోబర్ 03, మనం న్యూస్ః తెలంగాణ స్వప్న సాధికుడు కేసీఆర్ ఉన్నంతకాలం రాష్ట్రంలో ప్రగతి కొనసాగుతూనే ఉంటుందని మంత్రి హరీష్ రావు అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్ర మాల్లో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపిస్తుం దని, ఉచిత కరెంటును ఉత్త కరెంటు చేశారని మంత్రి ధ్వజమెత్తారు. బండమైలారం గ్రామ రూపురేఖలు మార్చింది సీఎం కేసీఆర్ అని స్పష్టం చేశారు. గజ్వేల్ ప్రాంతంలో నెలకొన్న 50 సంవత్సరాల నీటి కష్టాన్ని కేసీఆర్ తొలగించారన్నారు. ఒకప్పుడు గజ్వేల్ అంటే ఎవరికీ తెలియదని, నేడు దేశం మొత్తం తెలిసేలా సీఎం కేసీఆర్ చేశారన్నారు. సీఎం కేసీఆర్ విజన్‌కు అనుగుణంగా గజ్వేల్‌లో 306 కోట్లతో బాహ్య వలయ రహదారి రీజియనల్ రింగ్‌రోడ్డు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కేసీఆర్ సీఎం అయిన తర్వాత రైతుకు ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, భూములకు ధరలొచ్చా యన్నారు. కేసీఆర్ హయాంలో రైతే రాజు అనే నినాదాన్ని నిజం చేశారన్నా రు. కాంగ్రెస్ హయాంలో రైతు బతుకు దుర్భరంగా ఉండేదని, కానీ నేడు తెలంగాణలో సంవత్సరానికి మూడు పంటలు తీస్తున్నారన్నారు. రూ. 150 కోట్లతో గజ్వేల్ మున్సిపల్ యుజిడి వ్యవస్థను ప్రారంభించుకున్నట్లు, రూ.36 కోట్లతో వంద పడకల మాతా శిశు ఆసుపత్రిని ఏర్పాటు చేసుకొని గర్భిణీల కు, చిన్నపిల్లలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. గతంలో గజ్వేల్‌కు పిల్లనివ్వాలంటే ఎక్కడ నీళ్లు మోపిస్తారోనని భయపడేవారని, కానీ నేడు ఆ ఆలోచన మారిందన్నారు. గజ్వేల్‌లో 10 వేల మందికి గృహలక్ష్మి ఇండ్లను సీఎం కేసీఆర్ సాంక్షన్ చేశారని, రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. కేసీఆర్ అంటేనే ఒక నమ్మకమని , మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ నెరవేర్చాడన్నారు. కాంగ్రెస్‌లో పిసిసి అంటే పేమెంట్ కలెక్షన్ సెంటర్ అని అన్నారు. కేసీఆర్ గజ్వేల్ నుండి తిరిగి ప్రాతినిధ్యం చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. రాష్ట్రానికే వన్నె తెచ్చిన సీఎం కేసీఆర్‌ను బంపర్ మెజార్టీతో గెలిపించుకొని బంగారు తెలంగాణ సాధిద్దామన్నారు.







# మహిళా సాధికారతే సీఎం కేసీఆర్ లక్ష్యం

## -అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## -పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

## -మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి



దౌల్తాబాద్, అక్టోబర్ 03, మనం న్యూస్ః సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి, గోవిందాపూర్, గువ్వలేగి గ్రామాల్లో ఆయాకుల సంఘాల నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అన్ని కుల వృత్తుల ప్రజలకు చేదోడువాదోడుగా నిలిచి ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారనిన్నారు. పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్ కోసం పోరాటం సాగించడం ద్వారానే మహిళా బిల్లు సాధించామన్నారు. అధిక వడ్డీలకు గతంలో రుణాలు తెచ్చుకునే వారని, కానీ నేడు సీఎం కేసీఆర్ ఆదేశాలతో రూ. 20 లక్షల వరకు రుణాలు అందిస్తున్నారన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి మరింత సహకారం అందిస్తున్నారన్నారు. త్వరలోనే వడ్డీ లేని రుణాలను కూడా విడుదల చేస్తామన్నారు. అంగన్‌వాడి, ఆశా వర్కర్ల మాదిరిగా తకు కూడా డ్రెస్‌కోడ్ కావాలని విఓ, సిసిలు అడిగారని, వారికి తానే డ్రెస్‌కోడ్ సమకూర్చుతానన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మహిళా సంఘాల భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీడి కార్మికులకు ప్రతి నెల పెన్షన్ అందించడంలో రాష్ట్రం ముందుందన్నారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను ప్రజలు భారీమెజార్టీతో గెలిపించాలని, దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగాధర్ సంధ్య, జెడ్పిటిసి రణం జ్యోతి , మనోహర్‌రావు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పూజిత వెంకట్‌రెడ్డితోపాటు సర్పంచ్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# అవరోధాలు లేకుండా అభివృద్ధి జరగాలి

## జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్




సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 03, మనం న్యూస్ః గ్రామపంచాయతీల్లో ఎలాంటి అవరోధాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరపాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలను త్వరగా చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ, గ్రామ పంచాయతీ, వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతివనం వంటి ప్రభుత్వ కార్యకలాపాలు విద్యుత్ బకాయిలు చెల్లింపులు త్వరగా జరగాలన్నారు. ఆస్తిపన్ను, ఇంటి పన్నులపై దృష్టి పెట్టాలన్నారు. విద్యుత్ కనెక్షన్‌లు ఉండి వాడకం లేక బిల్లులు పేరుకుపోతున్న సమ స్యను ఎంపిఓలు దృష్టికి తీసుకురాగా అవసరం లేని కనెక్షన్‌లు తొలగిం చాలనివిద్యుత్ అధికారులకు తెలిపారు. విద్యుత్ బకాయిలు అధికంగా పెండింగ్‌లో ఉన్న మండలాల్లో డిపిఓలు సమావేశం నిర్వహించి పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ దేవకి దేవి, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానం... గణేష్ నిమజ్జన శోభాయాత్ర

### -అడుగడుగునా అలరించిన కళాకారులు

### -డప్పుచప్పుళ్లు, డిజే సౌండ్‌ల మధ్య గణేషుడి నమజ్జనం

దుబ్బాక, అక్టోబర్ 03, మనం న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుబ్బాక పట్టణంలో వివిధ యూత్‌లు, అసోసియేషన్‌ల ఆధ్వర్యం లో నెలకొల్పిన గణనాథులను 11 రోజుల పాటు నిష్ఠతో పూజించి సోమ వారం రోజున అంగరంగ వైభంగా దుబ్బాక పట్టణ ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి గంగమ్మ ఒడిలోకి గణనాథున్ని సాగనంపారు. పట్టణంలోని వివిధ యూత్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథులను ఒకేరోజు నిమజ్జనానికి తరలించడంతో సోమవారం సాయంత్రం నుండే





పండుగ వాతావరణం నెలకొంది. ఈ మేరకు అన్ని యూత్‌ల నిర్వాహకులు గణేష్ శోభాయాత్ర సందర్భంగా విద్యుత్ దీపాలు, వివిధ రకాల పూవులతో, రంగురంగుల దీపాలంకరణలతో గణనాథులను అలంకరించి డిజే సౌండ్‌లు, వివిధ రకాల డప్పు చప్పుళ్లు, కళాకారులు, కాంతార కళాకారుల నృత్యాలు, ఆటపాటలు, చిన్నారుల ప్రత్యేక డాన్స్‌ల నడు గణనాథుని శోభాయాత్ర ఆధ్యంతం శోభాయమానంగా మంగళవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల వరకు సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కత్తి కార్తీక క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన శోభాయాత్రకు వచ్చిన కళాకారులు దుబ్బాక పట్టణ ప్రజలను అమితంగా ఆకట్టుకున్నారు. డప్పు చప్పుళ్లు, విద్యుత్ దీప కాంతుల నడుమ శ్రీ వెంకటేశ్వర కిరీటం కలిగిన గణనాథుడిని వైభవంగా శోభాయాత్ర నిర్వహించి వేకువజామున నిమజ్జనం చేశారు. మిగతా యూత్‌ల వారు సామూహికంగా డాన్స్‌లు చేస్తూ సంబరాలు జరుపుతూ మధ్యాహ్నం వరకు శోభాయాత్ర



నిర్వహించారు. ఈ శోభాయాత్రకు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ కృష్ణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో 40 మంది ప్రత్యేక గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగించారు.




# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

### రూ.12.30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

గుమ్మడిదల, అక్టోబర్ 03, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బిఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల్లో రూ. 12.30 కోట్ల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, అంతర్గత మురు గునీటి కాలవలు, ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు వంటి వాటికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ





ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలను భాగస్వా మ్యం చేస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల వలెపరుగె త్తిస్తున్నామన్నారు. ప్రతి ఇంట్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ంసక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు ప్రతి గ్రామంలో గ్రామ సభల ద్వారా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటిసి కుమార్ గౌడ్, వైస్ ఎంపిపి మంజుల వెంకటేస్ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా నీటి పంపిణీపై ఎమ్మెల్యే సమీక్ష



సంగారెడ్డి, అక్టోబర్ 03, మనం న్యూస్ః సంగారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధిపై ఎమ్మెల్యే జగ్గారెడ్డి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి పట్టణంలో మంచినీరు శుభ్రం చేసి పంపిణీ చేయాలని, ఎంతో దూరదృష్టి నిర్మించిన ఫిల్టర్‌బెడ్‌ల ఉపయోగం సరిగా జరగడం లేదనిపిస్తుందని, అమృత 2.0 నిధులు ఫిల్టర్‌బెడ్ పైప్‌లైన్ కోసం ఉపయోగిచాలని, సంగారెడ్డి చౌరస్తా, తాళ్లపల్లి, కోతల్లాపూర్ రోడ్ లెఫ్ట, రైట్ పైప్‌లైన్ డిస్ట్రిబ్యూషన్ కోసం ఉపయోగించాలన్నారు. పట్టణంలో అనేక కొత్త కాలనీలు వచ్చాయని, అక్క మంచినీటి సరఫరా చేయాలన్నారు. భవిష్యత్ దృస్ట్యా జనాభా అంచనా వేసి నీటి సరఫరా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుజాత, డిఈఈ ఇంతియాజ్ అహ్మద్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, కౌన్సిలర్ నిర్మలరెడ్డి పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ ఆంజనేయులు

జిన్నారం, అక్టోబర్ 03, మనం న్యూస్ః మండంలోని ఊట్ల గ్రామంలో గల్లీ గణేష్ నిమజ్జన వేడుకల్లో గ్రామ సర్పంచ్ కొరివి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలంపాట లో మొదటి లడ్డు రూ. 32 వేలు జింకల శైలజ రాము కైవసం చేసుకున్నారన్నారు. రెండవ లడ్డు కర్రె రేణుక రామకృష్ణ 16 వేలకు కైవసం చేసుకున్నారని, వారిని శాలువాతోసన్మానించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గంగు రమేష్, ఉప సర్పంచ్ జింకల రవిందర్, తెరాస గ్రామ పార్టీ అధ్యక్షులు కప్పెర మహేష్, వార్డు మెంబర్ మహేందర్‌రెడ్డి, దొమ్మ సుఏరష్, బోగురు లక్ష్మణ్‌తోపాటు తదితరులుపాల్గొన్నారు.



## గౌడ కులస్తుల సంక్షేమమే ధ్యేయం

### సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దాగౌడ్

సంగారెడ్డి, అక్టోబర్ 03, మనం న్యూస్ః గౌడ కులస్తుల సంక్షేమమే ధ్యేయమని సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దాగౌడ్ అన్నారు. మంగ ళవారం సదాశివపేట పట్టణంలో గౌడ కులస్తుల పట్టణ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమన్నారు. రానున్న ఎన్నికనల్లో గౌడ సంఘం అధిక ప్రాధాన్యత వహిస్తుందన్నారు. తన శాయశక్తులా సంగారెడ్డి జిల్లాలోని గౌడ సంఘాలకు సంబంధించిన యువతను, పెద్దలను ఐకమత్యం చేసి గౌడ సంఘానికి అందాల్సిన హక్కుల కోసం పోరా డుతామన్నారు. సంఘాల కమిటీల ఏర్పాటుకు సహకరించాలని, రాష్ట్ర నూతన గౌడ సంఘం బలోపేతానికి సదాశివపేట మండల కమిటీ త్వరలో ఏర్పాటు చేయడానికి చర్చించడం జరిగిందన్నారు.



ఈకార్యక్రమంలో సంతోష్ గౌడ్, ఎంపిటిసి మలపడ్, నరేష్ గౌడ్, యాద గౌడ్, రవి గౌడ్, శేఖర్ గౌడ్, రమేష్ గౌడ్, రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# బీజేపీ వస్తే మీటర్లు.. కాంగ్రెస్ వస్తే కరెంటు కట్

## -బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

## -రాజకీయ పబ్బం గడుపుకోవడానికే బిఆర్ఎస్‌పై విమర్శలు

## -మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి








మిరుదొడ్డి, అక్టోబర్ 03, మనం న్యూస్ః ఏండ్లపాటు పాలించిన కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో నాడు రైతులు కరెంటు కష్టాలు ఎదుర్కొన్నారని, తిరిగి మరోసారి కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే కరెంటు కట్‌లు, కేంద్రంలోని బీజేపికి అధికారం ఇస్తే మోటార్లకు మీటార్లు పెడుతారు తప్ప ప్రజా సంక్షేమాన్ని మాత్రం పట్టించుకోరని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోజున మిరుదొడ్డి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రొ. జయశంకర్, తెలంగాణతల్లి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వస్తే వారి స్వలాభం కోసం తప్ప ప్రజా సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోరన్నారు. నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తన్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోగానీ, బీజేపి పాలిత రాష్ట్రాల్లో గానీ ఎక్కడైనా ఉన్నాయేమో వారు చెప్పగలరా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తూ ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయన్నారు. తెలంగాణ వస్తే ఏమొస్తది అన్న వాళ్లకు సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లలోనే 60 ఏళ్ల భవిష్యత్ అభివృద్ధిని చూపించారని, ఇది చాలదా వారికి సమాధానంగా చూడడానికి, ఈ అభివృద్ధి కూడా చూడలేకపోతే వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని విమర్శించారు. తలాపున కాళేశ్వరం ప్రాజెక్టుతో మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లతో దుబ్బాక నియోజకవర్గం ఎటు చూసినా నేడు పచ్చని పైరుతో పాడి పంటలతో సంవత్సరాంతం పంటలు పండిస్తూ పచ్చని మాగానిలా మారిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల కష్టాలు తెలిసిన వాడిగా మరుగున పడిపోతున్న కులవృత్తులకు చేయూతనందించేందుకు ప్రతి కులవృత్తికి ఏదో రకంగా వివిధ సంక్షేమ పథకాలు, వృత్తిరీత్యా సబ్సిడీలు అందిస్తూ కులవృత్తులకు ఊపిరి పోస్తున్నారన్నారు. పింఛన్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా నీటి కష్టాలు తీరిపోయాయన్నారు. ప్రతి గ్రామాన్ని పట్టణాలతో ధీటుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సాయిలు, జెడ్పిటిసి లక్ష్మి, ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కర్‌చారి, వైస్ ఎంపిపి రాజులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బాలరాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే గద్దర్ విగ్రహావిష్కరణ

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



సంగారెడ్డి, అక్టోబర్ 03, మనం న్యూస్ః తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించడంతో పాటు తన పాటలతో తెలంగాణ జాతిని ఏకం చేసిన మహోన్నత వ్యక్తి, ప్రజా యుద్ధనౌక గద్దర్ 11 అడుగుల కాంస్య విగ్రహ ఏర్పాటుకు పటాన్‌చెరు సిద్ధమైందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ జాతికి గద్దర్ చేసిన సేవలను, ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో తన సొంత నిధులతో పటాన్‌చెరులో జాతీయ రహదారి పక్కన 11 అడుగుల గద్దర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలోనే మంత్రి హరీష్‌రావు చేతు మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం

## -టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్



సంగారెడ్డి, అక్టోబర్ 03, మనం న్యూస్ః తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే అది కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట 4వ వార్డు కౌన్సిర్ నస్రీన్ నసీర్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతున్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలన్నింటినీ సీఎం కేసీఆర్ దూరం చేశారన్నారు. వ్యవసాయానికి సరైన సాగునీరు ఇవ్వకపోవడం రైతుల కష్టాలను పట్టించుకోకపోవడం వంటివి ఉండేవని, కానీ నేడు అవేమీ లేవన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చౌదరి ప్రకాష్, కో ఆప్షన్ సభ్యులు కలీంపటేల్, నాయకులు ముబిన్, సమీడప్పుడ నర్సింలు, కామెల్, కరీం, జబ్బర్, షఫీ, వాజిద్, ర హీం, మహబూబ్, చంద్రసేన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ గణేష్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న కాట సుధాశ్రీనివాస్‌గౌడ్



పటాన్‌చెరు, అక్టోబర్ 03, మనం న్యూస్ః పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో పలు గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీశైలం, సర్పంచ్ గడ్డం బాలమణి, ఉప సర్పంచ్ శోభకృష్ణారెడ్డి,మాజీ వార్డు మెంబర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న మల్లేశంపల్లికి రానున్న మెదక్ ఎంపి



దౌల్తాబాద్, అక్టోబర్ 03, మనం న్యూస్ఃదౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశంపల్లి గ్రామానికి ఈనెల 5వ తేదీ గురువారం రోజున మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నట్లు సర్పంచ్ దార సత్యనారాయణ అన్నారు. గ్రామంలో తెలంగాణతల్లి, గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను ఆయన ఆవిష్కరించనున్నారని తెలిపారు. కావున మండల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దుబ్బాక గడ్డపై బిఎస్పీ జెండా ఎగరడం ఖాయం



దుబ్బాక, అక్టోబర్ 03, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా సల్కం మల్లేష్ యాదవ్ నియమితులయ్యారు. దుబ్బాక మండం పోతారం గ్రామానికి చెందిన సల్కం మల్లేశం యాదవ్ మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం బిఎస్పీ ముందంజలో నడుస్తుందన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెరాస అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి పోతారం గ్రామానికి చెందిన దుబ్బాక అభ్యర్థిగా ఉన్నారన్నారు. అదే గ్రామానికి చెందిన సల్కం మల్లేష్ యాదవ్ బిఎస్పీ తరుపున దుబ్బాక గడ్డపై నీలి జెండా ఎగురవేస్తామనే ధీమాతో ఉన్నారు. బిఎస్పీ పార్టీలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మ్యాదరి న ర్సింలు, జింక సంజీవ్, ఎడ్ల శంకర్, దుబ్బాక మండల అధ్యక్షులు సుద్దాల రాజు, మండల ప్రధాన కార్యదర్భి బండ నర్సింలు పాల్గొన్నారు.